క్లుప్తంగా

జగనన్నకు అండగా నిలవాలి



మధురానగర్(విజయవాడసెంట్రల్): మహిళల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న జగనన్నకు మహిళలు అండగా నిలవాలని 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష కోరారు. 31వ డివిజన్ పసుపుతోటలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న నవరత్నాలతో మహిళల జీవితాల్లో నూతన వెలుగులు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో నేతలు కె.వెంకటేశ్వరరావు, విజయ్, గోవిందు, వెంకటరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభ్యున్నతికి కృషి

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): పేదల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవితో కలిసి ఆయన ఆర్ఆర్‌పేటలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ న్యూఆర్ఆర్‌పేటలోని ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించింది మన జగనన్న ప్రభుత్వం అని, గత ప్రభుత్వాలు ఇక్కడి ప్రజలను కేవలం ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన వేళల్లో పట్టించుకునేవారు కాదన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు మల్లెల చెన్నకేశవరెడ్డి, ఇసరపు రాజు, కాళ్ల ఆదినారాయణ, నెల్లి గోవింద్‌నాయుడు, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాల, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): మాస శివ రాత్రి సోమవారం కలిసి రావడంతో అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివ కామేశ్వరీపీఠం, ఏలూరు రోడ్డు శ్రీ శివజ్ఞాన పీఠంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. శివజ్ఞాన పీఠాధిపతి శివాచార్యస్వామి విశేషంగా మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చనలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిరుపేదల శ్రేయస్సే లక్ష్యం

మేయర్ రాయన భాగ్యలక్ష్మి



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అధికారం చేపట్టిన మరుక్షణం నుంచి నిత్యం ప్రజలతోనే ఉంటూ నిరంతరం నిరుపేదల శ్రేయస్సు కోసం పాటుపడిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. మళ్లీ అటువంటి ఆదర్శ పాలన కావాలంటే ప్రతి ఒక్కరూ జగనన్నకు ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుకు మద్దతుగా 59వ డివిజన్ సింగ్‌నగర్‌లో సోమవారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఎండీ షాహీనాసుల్తానాతో కలిసి గడప గడపకు తిరిగి ఓట్లను అభ్యర్థించారు. నేతలు ఎండీ హఫీజుల్లా, పిల్లి లక్ష్మి, కోలా శాంతకుమారి, షేక్ అమిత్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి చూపిన జగనన్న ప్రభుత్వం



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): నగరంలో అసలైన అభివృద్ధి అంటే ఏమిటో జగనన్న ప్రభుత్వం చేసి చూపిందని.. ప్రజలకు మరిన్ని మంచి సంక్షేమ పథకాలు అందాలన్నా.. నగరం మరింత అభివృద్ధి చెందాలన్నా ప్రతి ఒక్కరూ సీలింగ్ ఫ్యాను గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు సతీమణి శ్రీవాణి కోరారు. 58వ డివిజన్ ఆంధ్రప్రభకాలనీ, నందమూరినగర్ ప్రాంతాల్లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ఓట్లను అభ్యర్థించారు.

వైఎస్సార్ సీపీతోనే సమగ్ర అభివృద్ధి

- దుర్మార్గపు చంద్రబాబు అండ్‌కోను తరిమి కొట్టాలి
- సెంట్రల్ అసెంబ్లీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు



భానునగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న వెలంపల్లి శ్రీనివాసరావు

మధురానగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీతోనే సమగ్ర సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. చంద్రబాబు దుర్మార్గం పరాకాష్టకు చేరుకుందని, అవ్వాతాతల పింఛన్ విషయంలో దుర్మార్గంగా వ్యవహరించిన బాబు అండ్‌కోకు సార్వత్రిక ఎన్నికల్లో బుద్ధి చెప్పి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక 28వ డివిజన్ భానునగర్‌లో సోమవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్, డివిజన్ ఇన్‌చార్జ్ కనపర్తి కొండలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకూ వెళ్లి వైఎస్సార్ సీపీ హయాంలో చేసిన మంచిని తెలియజేశారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. దారి పొడవునా మహిళలు, పలు పథకాల లబ్ధిదారులు హారతులు ఇస్తూ దిష్టి తీస్తూ ఘన స్వాగతం పలికారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామంటూ హామీ ఇచ్చారు. అనంతరం వెలంపల్లి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడారు.

మోసాలు, అబద్ధాలు, దగాకోరు చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరని కుప్పంలో సైతం చంద్రబాబును ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఎలాగైనా అధికారం పొందాలనే ఉద్దేశంతో చంద్రబాబు అండ్ కో టీం తప్పుడు ప్రచారంతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు కావల్సింది అమరావతి, తమ సామాజిక వర్గం బాగుండటమేనని ప్రజలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు చంద్రబాబు, లోకేష్‌లకు చిప్పకూడు తప్పదని హెచ్చరించారు.

కోవిడ్ సమయంలోనూ సంక్షేమం

కోవిడ్ సమయంలో చంద్రబాబు హైదరాబాద్‌లో దాక్కున్నారని కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కనీసం ఒక్క పథకం కూడా ఆపలేదని ఇది జగనన్న విశ్వసనీయతకు నిదర్శనంగా పేర్కొన్నారు. హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఆరోపణలు చేసే అర్హత చంద్రబాబుకు లేదన్నారు.

కబ్జాదారు బొండా

అధికారంలో ఉండగా కబ్జాలు, ధనార్జనే ధ్యేయంగా బొండా ఉమా పని చేశాడని ప్రజల చేతిలో ఎన్నికల్లో గుణపాఠం తప్పదని వెలంపల్లి హెచ్చరించారు. స్వాతంత్ర్య సమరయోధుల భూమి సైతం కబ్జా చేసిన చరిత్ర బొండాది అని ఆరోపించారు. అటువంటి ఉమాకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. బొండా ఉమా మద్యం సేవించి ప్రచారానికి వస్తున్నాడని.. బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేసిన తర్వాతే ప్రచారానికి పంపించాలన్నారు. తాగుబోతులను ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వకూడదని వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎల్. సునీత, చైతన్య, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే జనరంజక పాలన

వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



26వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న కేశినేని పావని, వెలంపల్లి రాము, శ్రీలక్ష్మి తదితరులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): జగనన్నతోనే జనరంజక పాలన... సాధ్యమని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కేశినేని నాని సతీమణి కేశినేని పావని, వెలంపల్లి కుటుంబ సభ్యులు రాము, శ్రీలక్ష్మి విజ్ఞప్తి చేశారు. 26వ డివిజన్ ఏలూరు రోడ్డులో సోమవారం వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి అంగిరేకుల గొల్లభామతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు వెళ్లి నవరత్నాల ద్వారా అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ రాబోయే ఐదేళ్లలో చేయబోయే మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. దారి పొడవునా మహిళలు వైఎస్సార్ సీపీ పాలనలో తమకు అందిన సంక్షేమం, మంచిని తెలియజేస్తూ హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

12న ఆదిశంకరుల జయంతి ఉత్సవం



విజయవాడ కల్చరల్: శృంగేరీ పీఠ పాలిత శివరామ కృష్ణ క్షేత్రంలో శృంగేరీ పీఠాధిపతులు భారతీ తీర్థ మహాస్వామి, విదుశేఖర భారతి ఆదేశంతో శివరామ కృష్ణ క్షేత్రంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం ఆదిశంకరుల జయంతి ఉత్సవాలు నిర్వహిస్తునట్లు ధర్మాధికారి శిష్టా హనుమత్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఆదిశంకరులకు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక వేత్త శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రితో ఆదిశంకరులు రచించిన ప్రస్తాన త్రయ భాష్యం, బ్రహసూత్రములు, శ్రీమద్ భగవద్గీత ఉపనిషత్‌లు అంశంగా ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. 13వ తేదీ ఆదిశంరుల చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శారదా చంద్ర మౌళీశ్వరస్వామి దేవస్థానంలో..

కృష్ణా మండల వేద విద్వత్ ప్రవర్థక సభ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి మూడురోజులపాటు శంకర జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేద సభ అధ్యక్షుడు మాగంటి వేణుగోపాల్, దేవాలయ మేనేజర్ శర్మ సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. 10 , 11, 12 తేదీల్లో వేద విద్యార్థులకు పరీక్షలు, 76వ వేద సభ వార్షిక సమావేశాలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభలో తిరుపతి వేద విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ గుళ్లపల్లి శ్రీ రామకృష్ణమూర్తి, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామరావు పాల్గొంటారని తెలిపారు.

‘శతక’ పుస్తకాల ఆవిష్కరణ



కాశీ అక్షయ మోక్షము, శ్రీసుందర బాలరామ అఖండ వాత్సలి శతకములు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉప్పులూరి భారతీ దేవి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకుని ముత్యాలంపాడు శ్రీమారుతీగ్యాస్ కంపెనీ ప్రాంగణంలో సోమవారం శతకశ్రీ ఉప్పులూరి లక్ష్మీనారాయణ రచించిన కాశీ అక్షయ మోక్షము, శ్రీసుందర బాలరామ అఖండ వాత్సలి శతక పుస్తకాలను మారుతీగ్యాస్ కంపెనీ అధినేత డాక్టర్ మారుతీ ప్రసన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుతీ ప్రసన్న మాట్లాడుతూ లక్ష్మీనారాయణ రచనలను అభినందించారు. రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ డీఈ ఎస్.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన శతకముల ఆవిష్కరణ కార్యక్రమంలో పాలపర్తి శ్యామలానందప్రసాద్ పాల్గొని సుందర బాలరామ శతక, వైశిష్ట్యం, రామ ధర్మం, నీతి, పరిపాలన, పితృ, మాతృ, వాత్సాలన, గురు భక్తి, దుష్ట శిక్షణ, ముని రక్షణ, ఏక పత్నీ వ్రత విశేషాలు, హృద్యంగా వివరించారు. జంధ్యాల పరదేశిబాబు కాశీ క్షేత్ర అక్షయ మోక్ష శతక సమీక్ష, రమణీయంగా వర్ణించారు. కాశీ విశిష్టత, గంగా ప్రాభవం, విశ్వనాథవైభవం, అన్నపూర్ణ, విశాలక్ష్మి మాతల, విభవం, తదితర, అంశాలు, బహు, హృదయ రంజకంగా వర్ణించారు. అనంతరం అయోధ్య సుందర బాలరామ పద్య శతకాన్ని భారతి మాతకు అంకితం చేశారు. రచయిత ఉప్పులూరి లక్ష్మీనారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాడుగుల రామకృష్ణ, రమణమూర్తి డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ కోశాధికారి గుర్రం ఏడు కొండలు, కోరంగి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. తొలుత పెద్దిబొట్ల జానకీ దేవి జ్యోతి ప్రజ్వలన చేశారు.

టీడీపీ మేనిఫెస్టో అంతా అబద్ధం



ఎన్నికల ప్రచారంలో వెలంపల్లి శ్రీనివాసరావు అల్లుడు చక్రవర్తి, కేశినేని శ్రీనివాస్ అల్లుడు రఘునాథం

పాయకాపురం(విజయవాడరూరల్): పెన్షన్ల పెంపు హామీనీ మేనిఫెస్టో నుంచి ఎందుకు తొలగించారో టీడీపీ నాయకులు సమాధానం చెప్పగలరా అని వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అల్లుడు మంచుకొండ చక్రవర్తి ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోను బీజేపీ నమ్మడం లేదని, టీడీపీ అభ్యర్థి బొండా ఉమాను టీడీపీ కేడరే నమ్మడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 61వ డివిజన్ శాంతినగర్‌లో చక్రవర్తి, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ అల్లుడు కాజా రఘునాథం, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి, వెంకట్రావులతో కలిసి ఆయన పర్యటించారు. శాంతినగర్, శారద విద్యాలయం రోడ్డు, భాస్కరరావు కొట్టు సెంటర్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ 2014లో మాదిరిగా ఆచరణకు సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో మళ్లీ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.

జగనన్న వెంటే జనం

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజల అభ్యున్నతికి ఎంతో దోహదపడ్డాయన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మేమంతా జగనన్న వెంటే నడుస్తామని చెబుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు.

బొండా ఉమాను కేడరే నమ్మడం లేదు

2014–19 వరకు అధికారంలో ఉన్న టీడీపీ అభ్యర్థి బొండా ఉమా ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి ప్రజలను పట్టించుకోలేదన్నారు. టీడీపీ కేడరే బొండాను నమ్మడం లేదని, అందుకని ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. ఎన్నికల్లో బొండా ఘోరంగా ఓడిపోతారని చక్రవర్తి అన్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉమ్మడి వెంకట్రావు, డివిజన్ అధ్యక్షుడు బల్లం కిషోర్, కోఆర్డినేటర్ నాలం బాబు, నాగిరెడ్డి, అనిల్‌బాబు, రఫీ, చీకటి నాగమణి పాల్గొన్నారు.

అభ్యర్థి కటౌట్‌తో ప్రచారం



వెలంపల్లి కటౌట్‌తో సింగ్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ షాహీనా సుల్తానా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): కంటెంట్ ఉన్నోడికి కటౌట్ చాలు.. అనే ఓ సినిమా డైలాగ్‌కు తగ్గట్టుగా సింగ్‌నగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు మద్దతుగా 59వ డివిజన్ సింగ్‌నగర్‌లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ షాహీనా సుల్తానా, వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే వారి ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు కటౌట్‌ను ఇలా వెంట తీసుకొని వెళ్తూ కనిపించారు. దీంతో స్థానిక ప్రజలు వైఎస్సార్ సీపీ ప్రచారాన్ని ఆసక్తిగా తిలకించారు.

మహిళ పట్ల యువకుల అసభ్యకర ప్రవర్తన

ఉయ్యూరు: ఒంటరిగా వెళ్తున్న మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకులను ఉయ్యూరు పోలీసులు సోమవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. నిందితులను సోమవారం రాత్రి మీడియా ఎదుట హాజరుపరిచారు. ఎస్ఐ గణేష్‌కుమార్ తెలిపిన కథనం మేరకు.. గండిగుంట గ్రామానికి చెందిన మహిళ ఆదివారం అర్ధరాత్రి షాపు మూసివేసి ఇంటికి వెళ్తున్న సమయంలో గండిగుంట ఎస్సీకాలనీ సమీపానికి చేరుకోగానే పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గేదెల పాకలో పనిచేసే ఐదుగురు బిహార్ యువకులు ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించి దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఘటనలో ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఘటనలో కొందరు వ్యక్తులు చట్టాన్ని అతిక్రమించి స్కూల్ ప్రాంగణంలోకి ప్రవేశించి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశారు. పలువురు సిబ్బంది గాయపడ్డారు. పరస్పర ఫిర్యాదులు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



63వ డివిజన్లో ఎన్నికల ప్రచారం చేస్తున్న మల్లాది విష్ణు

పాయకాపురం(విజయవాడ రూరల్): జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ప్లానింగ్‌బోర్డ్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ.. 63వ డివిజన్ ఉడా కాలనీలో సోమవారం సాయంత్రం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో నాడు–నేడు ద్వారా పేదలకు విస్తృత సేవలు అందుతున్నాయన్నారు. ఈ నెల13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తు పై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ప్రచారంలో సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు సోదరుడు వెలంపల్లి రాఘవ, డివిజన్ కోఆర్డినేటర్ పసుపులేటి ఏసు, మోదుగుల గణేష్,, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మేడా రమేష్, సీహెచ్ రవి, వీరబాబు, జగదీష్, అప్రోజతదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ సీపీదే అధికారం

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు



23వ డివిజన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీదే అధికారమని ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు విజయాన్ని కాంక్షిస్తూ 23వ డివిజన్ దోర్నకల్ రోడ్డు, తాడేపల్లి వారి వీధి, పీసపాటి వారి వీధుల్లో సోమవారం మల్లాది విష్ణు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెలంపల్లి సోదరుడు రాఘవతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ ప్రభుత్వం ఈ డివిజన్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. కోవిడ్ కష్ట కాలంలో వ్యాపారులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. సీవీఆర్ స్కూల్లో రూ. 1.50 కోట్ల నిధులతో 10 అదనపు తరగతి గదులు నిర్మించారన్నారు. కర్నాటి రామ్మోహన్‌రావు స్కూల్‌ను సైతం ఆధునికీకరించినట్లు తెలిపారు. డివిజన్‌లో కాంగ్రెస్ ఆఫీసు రోడ్డుతో పాటు 16 ప్రధాన రహదారులను నిర్మించామన్నారు. ఈట్ స్ట్రీట్, బీసెంట్ రోడ్డు సుందరీకరణతో ఈ ప్రాంతం నూతన శోభను సంతరించుకుందన్నారు. రూ. కోటి నిధులతో రాఘవయ్య పార్కు, రూ. 35 లక్షలతో లెనిన్ సెంటర్ పార్కును అభివృద్ధి చేసిన వివరించారు. ఐదేళ్లలో అక్షరాల రూ. 13.85 కోట్ల సంక్షేమం ప్రజలకు అందిందని చెప్పారు.

అమిత్ షా కుటుంబంపై దాడిని మరిచారా..?

చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో ఆటవిక రాజ్యం , అరాచక పాలన సాగిందని మల్లాది విష్ణు విమర్శించారు. మే 11, 2018న తిరుపతిలో అమిత్ షా పై జరిగిన దాడే ఇందుకు నిదర్శనమన్నారు. కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనానికి వచ్చిన అమిత్ షా కాన్వాయ్‌ను వెంబడించి మరీ ఆనాడు టీడీపీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడికి తెగబడ్డారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, అమిత్ షా కాన్వాయ్ పై జరిగిన దాడికి చంద్రబాబే బాధ్యత వహించాలని ఆనాడు మాట్లాడిన బీజేపీ ప్రతినిధులు.. మళ్లీ ఏముఖం పెట్టుకుని బాబుతో కలిసి ఎన్నికలకు వెళుతున్నారని ప్రశ్నించారు. బాబు అవినీతిపై ఆనాడు మోదీ సైతం మాట్లాడలేదా..? సమాధానం చెప్పాలన్నారు. జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం టేక్ ఓవర్ చేసి, ఏటీఎంలా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధాని అనేక సందర్భాల్లో విమర్శించినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు.

చంద్రబాబు అంటేనే మోసం, దగా, కుట్ర, వంచన

చంద్రబాబు అంటేనే మోసం, దగా, కుట్ర, వంచన అని మల్లాది విష్ణు విమర్శించారు. సీఎం జగన్ సభలకు వస్తున్న అపూర్వ ప్రజాదరణ చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములకు సంపూర్ణ భద్రత కల్పించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు, నారా లోకేష్ పన్నాగం ప్రకారమే కుట్రకు తెరదీసినట్లు నిర్ధారించిన సీఐడీ.. ఏ1గా చంద్రబాబు, ఏ2గా లోకేష్ పేర్లను చేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు ఆత్మకూరు సుబ్బారావు, ఒగ్గు విక్కీ, చల్లా సుధాకర్, శేషన్ మురళి, వెన్నం రత్నారావు, శివారెడ్డి, పసుమర్తి రాజేష్, రామ్ పీఎస్ఆర్, పండు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్లాది విష్ణు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు అన్నివర్గాల ప్రజల నుంచి ఆమోదం లభిస్తోందని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. సోమవారం 23వ డివిజన్‌కు చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే మల్లాది విష్ణు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. డివిజన్‌కు చెందిన మేఘనాథ్, విఘ్నేష్, రమ్య, ఫణి, గాయత్రితో పాటు ఆయా కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు. వీరికి మల్లాది విష్ణు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిడ అమలుచేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, ఆయన పాలనాదక్షతపై నమ్మకంతో పెద్దసంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరడం శుభపరిణామన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు పూర్తి సంతృప్తికరంగా ఉన్నారనడానికి ఇదొక నిదర్శనమన్నారు. అంకితభావంతో పనిచేస్తూ.. క్రమశిక్షణతో మెలిగే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు పనిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి ఆత్మకూరు సుబ్బారావు పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడి చేస్తే ‘బొండా’ వత్తాసా!

బాధితురాలు బడుగు వాణి ఆవేదన



తమపై జరిగిన దాడి ఫొటోలను మీడియాకు చూపుతున్న గణేష్, రవి, పక్కన బాధితురాలు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఓట్లు అడగడానికి వెళ్లిన తనపై మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు దాడి చేశారని.. దళిత మహిళపై దౌర్జన్యానికి పాల్పడిన వారిని హెచ్చరించాల్సిందిపోయి బొండా ఉమా వారికి వత్తాసు పలకడం బాధాకరంగా ఉందని బడుగు వాణి అనే మహిళ కన్నీటిపర్యంతమయ్యారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో బొండా ఉమా చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. తాను 63వ డివిజన్‌కు చెందిన మహిళను అని, వైఎస్సార్ సీపీకి మద్దతుగా విశాలాంధ్రకాలనీలో ఇంటింటికీ వెళ్లామన్నారు. అప్పుడు మద్యం మత్తులో ఉన్న నలుగురు వ్యక్తులు తనను, మరో ఇద్దరు మహిళలను బలవంతంగా ఇంటిలోకి లాక్కెళ్లగా తాను వారి నుంచి తప్పించుకొని వచ్చి భయంతో విషయాన్ని స్థానిక కార్పొరేటర్ భర్త మోదుగుల గణేష్‌కు ఫోను చేసి వివరించానన్నారు. ఆయన హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారన్నారు. ఏం జరిగిందని ఆయన అడుగుతుండగానే ఆ నలుగురు వ్యక్తులు మరో కొంతమందిని పిలిపించుకొని గణేష్, సీహెచ్ రవిలపై దాడికి పాల్పడ్డారని వివరించారు. పోలీసులను ఆశ్రయించగా వారు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై బొండా ఉమా వాస్తవాలను కప్పి పుచ్చి అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. మోదుగుల గణేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటమి తప్పదని తెలుసుకున్న బొండా ఉమా అల్లర్లు సృష్టించాలని ప్రయత్నిస్తున్నాడని, అందులో భాగంగానే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. భూకబ్జాలు చేసిన మీపై, స్వతంత్ర సమరయోధుల ఆస్తులు కాజేసిన మీపై, ఒక మహిళ ఆస్తిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించి ఆమె చావుకు కారణమైన మీపై ఎప్పుడో రౌడీషీటర్ తెరవాలని.. నిజానిజాలు తెలుసుకోకుండా మీరు ఎదుటి వ్యక్తులపై బురద చల్లడం సరికాదని హితవు పలికారు. విశాలాంధ్రకాలనీలో జరిగిన ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నారని, దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు సీహెచ్ రవి, చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 27వ డివిజన్ బావాజీపేటలో సోమవారం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన బాటసారులు, వాహన చోదకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ బీ వసంతకుమార్ మాట్లాడుతూ వేసవి ఎండలు ముగిసే వరకు దాతలు, సొసైటీ సభ్యుల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఏడుకొండలు, కె.రాము పాల్గొన్నారు.